## విజయవాడ నగర పోలీస్ కమీషనర్ కార్యాలయము

**పత్రికా ప్రకటన** **తేది.24.12.2018.**

# ఉత్సాహంగా ప్రారంభమైన విజయవాడ సిటీ పోలీస్ స్పోర్ట్స్ & గేమ్స్ మీట్-2018

విజయవాడ సిటీ పోలీస్ స్పోర్ట్స్ & గేమ్స్ మీట్-2018 వేడుకలు ఉత్సాహవంతమైన వాతావరణంలో 14 సంవత్సరాల అనంతరం స్థానిక సిటీ ఆర్మ్డ్ రిజర్వ్ గ్రౌండ్‌లో ఘనంగా ప్రారంభమయ్యాయి. ది.24.12.18న విజయవాడ నగర పోలీస్ కమీషనర్ శ్రీ సి.హెచ్.డి.తిరుమలరావు ఐపిఎస్ గారు ముఖ్య అతిధిగా విచ్చేసి ప్రారంభోత్సవ కార్యక్రమాన్ని లాంచనంగా ప్రారంభించారు.

ది.24.12.2018 నుండి ది.27.12.2018 వరకు (నాలుగు రోజుల పాటు) జరిగే పోలీస్ స్పోర్ట్స్&గేమ్స్ మీట్‌లో విజయవాడ నగర పోలీస్ కమీషనరేట్ పరిధిలో విధులు నిర్వహిస్తున్న మొత్తం 269 మంది సిబ్బంది మరియు అధికారులు పాల్గొంటారు. **(1)** లా & ఆర్డర్-1 జోన్, **(2)** లా & ఆర్డర్-2 జోన్, **(3)** ట్రాఫిక్ జోన్, **(4)** క్రైమ్ జోన్ మరియు **(5)** సి.ఏ.ఆర్, & సి.ఎస్.డబ్ల్యూ జోన్‌లు పాల్గొనే ఈ క్రీడల్లో కబడ్డీ, వాలీబాల్, టగఫ్ వార్, హ్యాండ్ బాల్, బాస్కెట్‌బాల్, షటిల్, టెన్నిస్ అలాగే రన్నింగ్, లాంగ్‌జంప్, హైజంప్, ట్రిపుల్ జంప్, షాట్‌పుట్, డిస్కస్ త్రో, జావలిన్, హమ్మర్ తదితర విభాగాల్లో పోటీలు ఉంటాయి. ది.27.12.18న జరిగే ముగింపు కార్యక్రమానికి ఏ.పి. డిజిపి శ్రీ ఆర్.పి.ఠాకూర్ ఐపిఎస్ గారు ముఖ్య అతిధిగా విచ్చేస్తారు.

ప్రారంభోత్సవ కార్యక్రమం సందర్భంగా స్పోర్ట్స్ & గేమ్స్ మీట్‌లో పాల్గొనే పోలీస్ సిబ్బంది మరియు అధికారుల నుండి నగర పోలీస్ కమీషనర్ గారు గౌరవ వందనం స్వీకరించిన అనంతరం క్రీడల్లో పాల్గొనే అధికారులు మరియు సిబ్బంది ప్రతిజ్ఞ చేసి, శుభసూచికగా పావురాలు మరియు బెలూన్‌లను గాల్లోకి వదిలారు. అనంతరం ప్రారంభ చిహ్నం స్పోర్ట్స్ టార్చ్‌ను పోలీస్ కమీషనర్ గారు వెలిగించగా జిల్లా స్థాయి నుండి రాష్ట్ర, జాతీయ అంతర్జాతీయ స్థాయిలో వివిధ క్రీడల్లో ప్రతిభ కనబరచి పతకాలు సాధించిన హెడ్‌కానిస్టేబుల్ శ్రీ తులసీ చైతన్య, సిటీ స్పెషల్ బ్రాంచ్ ఎస్.ఐ. శ్రీ శ్రీనివాసరావు, హెడ్‌కానిస్టేబుల్ శ్రీ సాంబశివరావు మరియు పోలీస్ కానిస్టేబుల్ శ్రీ శ్రీనివాస్ నాయక్‌లు కాగడా చేతబూని పరుగు మొదలుపెట్టారు. విజయవాడ నగర క్రైమ్ డిసిపి శ్రీమతి బి.రాజకుమారి ఐపిఎస్ గారు కార్యక్రమానికి సారధ్యం వహించి స్వాగతోపన్యాయం చేసి, అందరూ క్రీడా స్ఫూర్తితో వ్యవహరించి రెట్టింపు ఉత్సాహంతో ఈ క్రీడల్లో పాల్గొని ప్రతిభ చూపాలని ఆకాంక్షించారు.

ఈ సందర్భంగా నగర పోలీస్ కమీషనర్ శ్రీ సి.హెచ్.డి. తిరుమలరావు ఐపిఎస్ గారు మాట్లాడుతు.... 14 సంవత్సరాల అనంతరం విజయవాడ పోలీస్ స్పోర్ట్స్ & గేమ్స్ మీట్ పునఃప్రారంభించడం చాలా సంతోషంగా ఉందని, ఈ క్రీడల్లో పాల్గొనే పోలీసు అధికారులు, సిబ్బంది, రిఫరీలు, కోచ్‌లకు అలాగే కార్యక్రమానికి విచ్చేసిన పోలీసు కుటుంబాలకు, మీడియా మిత్రులకు అభినందనలు, కృతజ్ఞతలు తెలియజేశారు. పోలీసు విధి నిర్వహణ అనేది నిత్యం అనేక వత్తిడులు, ఇబ్బందులు, మధ్య విశ్రాంతి లేకుండా ఉటుందని, ఈ క్రమంలో వత్తిడిలను అధిమించేందుకు, ఆరోగ్యం, సంతోషం, ఉత్సాహం మరియు ఆహ్లాదకరంగా గడిపేందుకు క్రీడలు చాలా దోహదం చేస్తాయన్నారు. ప్రత్యేక డ్యూటీలు, కారణాల వలన పోలీసు శాఖలో కొన్ని పనులు వాయిదా పడటం జరుగుతుందని ఈ నేపథ్యంలో మర్చిపోయిన పాత సాంప్రదాయాలను తిరిగి పునఃప్రారంభించే క్రమంలో ఈ పోలీస్ స్పోర్ట్స్ & గేమ్స్ మీట్‌ను నిర్వహించడం జరుగుతోందన్నారు. అలాగే నగరంలో శాంతి భద్రతలు, నేరాలను ఎప్పటికప్పుడు సమీక్షించుకుంటూ పనితీరు మెరుగుపర్చుకుని ముందుకు వెళ్ళడం జరుగుతుందన్నారు.

జయాపజయాలకు అనేక అనుకూల, ప్రతికూల పరిస్థితులతో ముడిపడి ఉన్నాయని, కాని క్రీడా స్ఫూర్తితో మనం చివరివరకు పోరాడాలన్నారు. విజయం పొందితే అణుకువతో వ్యవహరించడం, అపజయం పొందితే కుంగిపోకుండా మంచిగా స్వీకరించి ఆయా విషయాలను జీవితానికి అన్వయించుకోవాలన్నారు. పాజిటివ్ దృక్కోణంతో, ఆరోగ్యవంతమైన పోటీతత్వంతో, **"ఎవరు గెలిచినా విజయవాడ పోలీసే"** అనే విధానంతో సోదర భావంతో వ్యవహరించాలని, ముఖ్యంగా విజయవాడ పోలీసులకు ఈ క్రీడలు ఒక ఆటవిడుపుగా ఉండాలని ఆకాంక్షించారు. అనంతరం 100 మీటర్ల పురుష, మహిళల పరుగు పోటీని ప్రారంభించారు.

కార్యక్రమంలో విజయవాడ క్రైమ్ డిజిపి శ్రీమతి బి.రాజకుమారి ఐపిఎస్, లా & ఆర్డర్ డిసిపిలు, శ్రీ డా॥గజరావు భూపాల్ ఐపిఎస్, శ్రీ వెంకటప్పల నాయుడు ఐపిఎస్, ట్రాఫిక్ డిసిపి శ్రీ రవిశంకర్ రెడ్డి, సిఎస్‌డబ్ల్యూ డిసిపి శ్రీమతి ఉదయరాణి, ఏడిసిపిలు, ఏసిపిలు, ఇన్‌స్పెక్టర్లు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

--xx--